01ATP15F_01ATP15F.qxd 15-12-2025 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు : 04

రాయదుర్గం పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి

ప్రజలను నొప్పించేలా ఏపని చేయం - పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ భరోసా

మున్సిపాలిటీకి నూతన ట్రాక్టర్ను సిబ్బందికి అందిస్తున్న ఎమ్మెల్యే ,నూతన ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

అభివృద్ధి చెందిన ఇతర మున్సిపాలిటీలతో సమానంగా రాయదుర్గాన్ని అన్ని విధాల ముందుకు నడిపిస్తామని పట్టణ ప్రజ లకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ ఉన్నతీకరణతో ప్రజలపై ఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టం చేశారు. ప్రజలను నొప్పించే ఏ పని తాను చేయనని హామీ ఇచ్చారు. రాయదుర్గం మున్సిపాలిటీలో చెత్త తొలగింపునకు కొత్తగా మం జూరైన రెండు ట్రాక్టర్లను సోమవారం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని స్థానిక అవసరాలు, మౌలికసదుపాయల కల్పనకోసం ఉపయోగిస్తానన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీ ఆదాయం తక్కువగా ఉన్నందున ఆశించిన స్థాయిలో అభివృద్ధి వీలుకావటం లేదన్నారు. దాంతో అదనపు నిధులను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాన న్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి వివిధ పద్దుల ద్వారా అందుతున్న అభివృద్ధి నిధుల్లో కొంతైనా రాయదుర్గానికి తీసుకురావాలన్న గట్టి పట్టుదలతో పని చేస్తున్నానన్నారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల్లో రూ.50 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇదివరకే విన్నవించడం, ఆయన సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి రాయదుర్గం అభివృద్ధికి సంబంధించిన అంశంపై చర్చించానన్నారు. కొత్తగా మురికి కాలువల ఏర్పాటుకు రూ.23కోట్లమంజూరుకు ఆయనహామీ ఇచ్చారన్నారు. అమృత్ పథకంద్వారా తాగునీటి సౌకర్యాలు విస్తృత పరచడానికి రూ.78 కోట్లతో త్వరలో టెండర్లు కూడా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఆరు తాగునీటి ట్యాంకుల నిర్మాణంతో పాటు రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతాల్లో ఆరువేల కొత్త కొళాయి కనెక్షన్లు ఇవ్వడానికి మార్గం సుగమవుతుందన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల కల్పన నిధుల నుండి మూడు దశల్లో నిధులు సమకూర్చు కోవడానికి వీలుగా సమగ్ర ప్రతిపాదనలు సమర్పించామన్నారు. రాబోయే మూడున్నర ఏళ్లలో కనీసం రూ.100 కోట్లు మున్సిపాలిటీలో ఖర్చుపెట్టి రాయదుర్గాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నా మన్నారు. ఈ ఏడాది రూ.2.30 కోట్లతో పట్టణంలో వివిధ రకాల పనులు ప్రారంభించామన్నారు. అందులో దాదాపు 50 ఇప్పటికే పూర్తి చేసుకోగలిగా మని పేర్కొన్నారు. ఏ ఒక్క అవకాశాన్నీ వదలకుండా ఎక్కడ వీలైతే అక్కడ నుండి నిధులు సమీకరించి రాయదుర్గం పట్టణాన్ని అన్ని మున్సిపాలిటీలతో సమానంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. పట్టణ ప్రజలు తమ పిల్లాపాపాలతో ఆనందంగా ఉండా లన్నదే తన ఆశ, ఆకాంక్షని కాలవ స్పష్టం చేశారు. అసత్యాలను నమ్మక ండి.. ప్రజలకు నొప్పించే ఏ పని చేయను. రాయదుర్గం మున్సిపాలిటీ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ వన్ కు ఇటీవల ఉన్నతీకరణ చేయడం జరిగిందన్నారు. దానివల్ల పట్టణ అభివృద్ధితోపాటు మౌలిక వసతులు కల్పనకు అదనపు నిధులు పొందటానికి వీలవుతుందన్నారు. అయితే ప్రజలపైఎలాంటి పన్నుల భారం పడదని స్పష్టంచేశారు. కొంతమంది ఉన్నతీకరణ వల్ల పన్నులు పెరుగుతాయని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు నొప్పి చేకూర్చే ఏలాంటి పనులు తాము చేయమని హామీ ఇచ్చారు. పన్నుల పెంపు అన్నది భూముల, స్థలాల విలువ పెరగడం వల్ల జరుగుతుంది మినహా మున్సిపాలిటీ ఉన్నతికరణ వల్ల కాదని వివరించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఇచ్చే మార్కెట్ విలువ ఆధారంగా పన్నుల హెచ్చుతగ్గులు ఆధారపడి ఉంటుందని ఆయన తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ్నటకశా ల హనుమంతు, పోరాళ్ల పురు షోత్తం, పసుపులేటి నాగరాజు, గాజుల వెంకటేశులు, ప్రశాంతి, బండి భార తి, తిప్పయ్య, కడ్డిపూడి మహబూబ్ బాషా, అగ్రహారం కిరణ్, ఇనాయత్, పైతోట రామంజి తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా చేసి రండి..పీపీపీ విధానంపై రెఫరెండంగా ఎన్నికలకు వెళదాం

- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతలో భారీ బైక్ ర్యాలీ

- వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీకేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు

పార్టీ శ్రేణులతో కలసి బైక్ ర్యాలీలో వెళ్తున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత , కోటి సంతకాల వాహనాన్ని సమన్వయ కర్తలు,నేతలతో కలసి జెండా ఊపి ప్రారంభిస్తున్న అనంత.

అనంతపురం సిటీ, డిసెంబర్ 15 : ప్రభాతవార్త.

కూటమి ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి రండి పీపీపీ విధానంపై రెఫరెండంగా ఎన్నికలకు వెళదామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సవాల్ విసిరారు..ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను వ్యతిరేకంగా వేలాది బైక్‌లతో నగరంలో వైసీపీ ర్యాలీ ని నిర్వహించారు.పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనం ద్వారా జిల్లా వైసీపీ కార్యాలయం వద్ద నుండి బుక్కరాయసముద్రం లోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ ద్వారా వెళ్లి ప్రత్యేక వాహనాన్ని విజయవాడ వైసీపీకి కార్యాలయంకు తరలించారు.వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి,మేయర్ మహమ్మద్ వసీం లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెట్టేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగలలోను పీపీపీ విధానాన్ని తీసుకువస్తున్నారని విమర్శించారు. పెత్తందారులకు మేలు చేసేలా 99 పైసలకే భూములు కట్టబెడుతుండటం దుర్మార్గకరమన్నారు.ప్రజా ఆరోగ్యాను నిర్లక్ష్యం చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ప్రజా స్పందన చూసి అయినా ప్రభుత్వం తన నిర్ణయం మార్చుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి సారి ఈవీఎంల ద్వారా గెలవొచ్చుఅన్న భావనలో ఉన్నరేమో వాటికి కూడా సమాధి కట్టే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా 4,55,840 మంది వచ్చి సంతకాలు చేశారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం

- పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతు ఆత్మహత్యలు నివారించాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి,ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున

కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు దివాలా పరిస్థితుల్లోకి వెళ్లారని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండు చేస్తూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాళ్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిస్తున్న పత్తి, అరటి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి తదితర ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదని ఆరోపించారు. దీని ఫలితంగా జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని చెప్పిన ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యాలు, మద్దతు ధరలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యంతో వ్యాపారస్తులు సిండికేట్లుగా మారి ధరలను తీవ్రంగా తగ్గిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు ప్రకటించి నేరుగా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించి అప్పులు మాఫీ చేయాలని డిమాండు .చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, దుర్గ ప్రసాద్, రైతు సంఘం నాయకులు రాము, ఆనందు, రాజు, రెడ్డప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, కుల్లాయప్ప, వెంకట్రాముడు, నరసింహారెడ్డి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినులకు అరకొర భోజనం

- చెప్పుకోలేని పరిస్థితుల్లో కిషోర్ బాలిక విద్యార్థినులు.. - శుద్ధ జలం లేక విద్యార్థినుల ఇబ్బందులు

కాలేజ్ ఆవరణంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

ధర్మవరం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాలయాల అభివృద్ధితో పాటు విద్యార్థుల ప్రగతి కోసం నిత్యం కృషి చేస్తున్నారు. రుచికరమైన భోజనం వడ్డించాలనే లక్ష్యంతో సన్నబియ్యాన్ని తెప్పించి ప్రతిరోజు డొక్కా సీతమ్మ పథకం ద్వారా సంపూర్ణ ఆహారాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్నారు. కానీ మంత్రి మాటలు ధర్మవరం పట్టణంలోనే గుట్ట కింద పల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల వసతి గృహంలో కార్యరూపం దాల్చడం లేదు. విషయానికొస్తే... ఈ ఆదర్శ వసతి గృహములో 100 మంది విద్యార్థినీలకు వసతి కల్పించడానికి అవకాశం ఉంది. కానీ ఈ ఏటా 86 మంది బాలికలు వసతి గృహంలో ఉన్నట్లు ఆ పాఠశాల రికార్డులు చెబుతున్నాయి. ఈ విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ అర కోరగా వడ్డించడంతో కిషోర్ బాలిక విద్యార్థినీలు కడుపు మాడ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది... ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 1600 చెల్లింపు... సంపూర్ణమైన ఆహారాన్ని విద్యార్థినీలకు అందించడానికి నెలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1600 ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన 86 మంది విద్యార్థులకు నెలకు రూ.1,37,600 ఖర్చు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం ప్రతిరోజు రుచికరమైన భోజనాన్ని 86 మంది విద్యార్థులకు వడ్డించాలి. చపాతీలు మూడుకు బదులుగా చిన్నవి రెండు వడ్డిస్తున్నారు. ఇడ్లీలు చేసినప్పుడు నాలుగు బదులుగా రెండు ఇడ్లీలే వడ్డిస్తున్నట్లు విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో కడుపు మాడ్చుకోవలసిన దుస్థితి నెలకొంది. గతంలో ఆదర్శ పాఠశాలకు అందించిన మెనూ పాటించడం వల్ల సంపూర్ణ ఆహారం అందించామని ప్రిన్సిపల్ చెబుతున్నారు. కేజీబీవీ వసతి గృహాలకు అందించిన మెనూ ద్వారా భోజనం వడ్డించడం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. కానీ అక్కడ విద్యార్థినీలకు సంపూర్ణంగా ఆహార అందిస్తున్నారు. ఈ వసతి గృహములో ఎందుకు సమస్య వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం లక్షల ఖర్చు చేస్తున్న క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వీటిపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి సంపూర్ణ ఆహారాన్ని అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు... కుళాయి నీళ్లు దిక్కు... హాస్టల్ వసతి విద్యార్థినీలకు శుద్ధ జలం అందక కుళాయి నుంచి వచ్చే తాగునీటితో దప్పిక తీర్చుకోవాల్సి ఉంది. దీంతో రోగాలు బారిన పడుతున్నామని విద్యార్థులు వ్యక్తం చేస్తున్నారు. శుద్ధ జలాన్ని అందించాలని విద్యార్థినీలు కోరుతున్నారు... మెనూ ప్రకారం వడ్డిస్తున్నాం : పద్మశ్రీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ధర్మవరం హాస్టల్ వసతి గృహ విద్యార్థినీలకు మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నాము. గతంలో ఆదర్శ పాఠశాలకు ప్రత్యేక మెనూ ఉండేది. ప్రస్తుతం కేజీబీవీ వసతిగృహానికి అందిస్తున్న మెనూ అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో విద్యార్థులకు కాస్త సమస్య ఉన్నట్లు గుర్తించాము. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెలిపాము.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 462 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఎఫ్.ఎస్.ఓజి.రామకృష్ణారెడ్డి,డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 462 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలు పెండింగ్ ఉండడానికి వీలు లేదని, క్వాలిటీ చెక్ ఆడిట్, పోస్ట్ ఆడిట్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలు మళ్ళీ రాకుండా నాణ్యతగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమైనదని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వర్ణాంధ్ర కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ వివరాల నమోదులో తప్పు డేటా ఎంట్రీ జరగకుండా చూసుకోవాలన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ తప్పుగా డేటా ఎంట్రీ చేయరాదని, మండలాల వారిగా అధికారులు ఈ విషయమై పరిశీలన చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంధ్ర కార్యక్రమం వచ్చే శనివారం చేపట్టాలని, ఆపర్చునిటీస్ ఇన్ ఎన్విరాన్మెంట్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో వర్క్ షాప్ లు నిర్వహించాలని, డీఐసి జిఎం, ఏపీఐఐసి జెడ్ఎంలు చెత్త నుంచి సంపద తయారీపై పారిశ్రామిక వ్యవస్థాపకులకు అవగాహన కల్పించాలని, పీఎం సూర్య ఘర్, రెనెవబుల్ ఎనర్జీల ఉత్పత్తిపై అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసిలు రామ్మోహన్, తిప్పేనాయక్, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి తిమ్మప్ప, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, సివిల్ సప్లయ్ డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరిదేవి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

శ్రీనివాసుడు మరియు పద్మావతి అమ్మ వారి వివాహ కల్యాణం దృశ్యం

అనంతపురం: డిసెంబర్ 15 (ప్రభాతవార్త బ్యూరో)

శ్రీనివాసుడు మరియు పద్మావతి అమ్మ వారి వివాహ కల్యాణం కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి దంపతులు చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచ్చ రణల మధ్య కళ్యాణ మహోత్సవం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వియ్యంకులు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తల్లిదండ్రులు సౌభాగ్యరాణీ ,శంకర్ రెడ్డి, మాజీ మంత్రి సోదరులు పల్లె రామకృష్ణారెడ్డి, పల్లె చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు మాజీ మంత్రి, మరియు ఎమ్మె ల్యే పల్లెసింధూరరెడ్డి బంధువులు,కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శ్రీనివా సులు ,పద్మావతి అమ్మ వారి కళ్యాణాన్ని అత్యంతపవిత్రంగా నిర్వహించారు. అనంతరంవేద పండితులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికుటుంబసభ్యులకుతీర్థప్రసాదాలు అందజేశారు.

యాడికి తహసీల్దార్‌పై విచారణ జరిపించండి..!



ప్రజా సమస్యల పరిష్కారవేదిక వద్ద బాధితుల ఆందోళన

యాడికి(తాడిపత్రి), డిసెంబరు15, ప్రభాతవార్తః

యాడికి మండలంలో ఎస్సీలకు, నిరుపేదలకు చెందాల్సిన భూములను అగ్రవర్ణాల వారికి చెందేలా యాడికి తహసీల్దార్ పనిచేస్తున్నారని, ఎక్కడ ఎస్సీలు సాగుచేసుకుంటున్న భూములు కనిపిస్తే వారికి నోటీసులు ఇచ్చి వాటిని స్వాధీనం చేసుకొని ఇతరులకు కట్టబెడుతున్నారని పలువురు దళిత సంఘాల నాయకులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఇటీవల వేములపాడులోని 139-ఎ, 140 సర్వే నంబర్లలో ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ భూములను అగ్రవర్ణాలకు కట్టపెట్టడంలో తహసీల్దార్ జోక్యం ఉందని వారు విలేకరుల ఎదుట ఆరోపించారు. సదరు భూమిని అడ్డగోలు విక్రయం ద్వారా పొందిన ఓ అగ్రవర్ణ మహిళ తన అగ్రిమెంట్‌లో వీఆర్వో, ఆర్ఐ, తహసీల్దార్‌లు ఆన్‌లైన్ చేసిన తర్వాత కొనుగోలు మొత్తాన్ని చెల్లించేలా పొందుపరచడమే ఇందుకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. అలాగే కుందనకోటలో ఓబన్న అనే ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తి భూమిని ఇతరులకు కట్టపెట్టడంలోనూ తహసీల్దార్ పరోక్ష సహకారం ఉందని వారు ఆరోపించారు. వేములపాడులో కొందరు ఎస్సీలకు కేటాయించిన స్థలాల విషయంలోనూ అగ్రవర్ణాల వారిని ఆర్డీవో కోర్టుకు పంపడంలో తహసీల్దార్ పాత్ర ఉన్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. యాడికి మండల రెవెన్యూ విభాగంలో చోటు చేసుకున్న పలు సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించడానికి వెళుతుండగా ఎక్కువ మందిని అనుమతించకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక బయట వారు నిరసనకు దిగారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని పీజీఆర్ఎస్ వద్దకు అనుమతించారు. యాడికి తహసీల్దార్‌పై తాము చేసిన ఫిర్యాదుల మీద సమగ్ర విచారణ చేపట్టి తహసీల్దార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు కిషోర్, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు వీర నాగరాజు, ఎస్సీ ఆర్మీ జిల్లా నాయకులు నరేంద్ర, రామాంజినేయులు, కంబగిరి రాముడు తదితరులు డిమాండ్ చేశారు.

న్యాయవాది మృతి మరువలేనిది...

వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ డిసెంబరు 15 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి

సౌమ్యుడు, వివాద రహితుడు, సేవాదృక్పథంతో న్యాయవాది వృత్తిని కొనసాగించిన న్యాయవాది లోకానంద(58) మన మధ్య ఇక లేరన్న బాధ కలిచివేస్తుందని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తన బాధను వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రాయదుర్గం పట్టణంలోని టీచర్స్ కాలనీలో న్యాయవాది స్వగృహంకు ఆ సేవా సమితి సభ్యులు, మిత్రులతో చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. న్యాయవాది అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించారు. ఆయన మృతిని సన్నిహితుల ద్వారా తెలుసుకున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు తన పరివారంతో వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. న్యాయవాది వృత్తులో కొనసాగుతూ సేవకు అధిక ప్రాధాన్యతనిస్తూ కుల, మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందిన న్యాయవాదిగా ముద్ర వేసుకున్న వ్యక్తిని ఆయన కొనియాడారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నానని న్యాయవాది ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, సిద్ధలింగప్ప, మిత్రులు న్యాయవాది సూర్య జాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు బండి గొల్ల నాగరాజు హాజరయ్యారు.

కపట నింగనపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న కన్వీనర్

బ్రహ్మసముద్రం డిసెంబర్ 15 ప్రభాతవార్త

కార్తీకంలో పాల్గొన్న మండల కన్వీనర్ దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం కపట లింగనపల్లె ఆంజనేయ స్వామి కార్తీక మహోత్సవం తెదేపా నాయకుల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్ర బాబు ఆదేశాల మేరకు శ్రీ ఆంజనేయస్వామి తేరు కార్తిక జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు కపటలింగాపల్లె గ్రామంలో జాతర విచ్చేసి అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో షాపి,హేమన్న,మంజన్న, తిప్పేస్వామి, హనుమంతప్ప (రెడ్డప్ప), గౌడ, సోమశేఖర పోలేపల్లి డీల్లర్‌గౌడప్ప, మాలురప్ప, నాగరాజు, శివలింగమూర్తి, గొల్ల నరసింహ, గారింటి తిప్పేస్వామి, గారింటి రెడ్డప్ప, ఈరన్నగారిమంజు, తిప్పేస్వామి, శివన్నవెంకటేశలు, శివశంకర్, రామాంజి, నీలారెడ్డి,తీ. బసవరాజు, జిన్నానీలేష్, కారేగౌడ, నుంకప్ప, కాపు తిప్పేస్వామి, అనిమెంటర్ శివరాజ్, రాజా (దమ్ము), మంతెష్ ,నాగరాజు గారింటి, ఆటో నీలేష్, మహాత్మన్న,ఈశ్వరప్ప, స్వామి, పాతరెడ్డి, జయన్న, మల్లేష్, గ్రామస్తులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

రైతులను కూటమి ప్రభుత్వమే ఆదుకోవాలి

రైతులనుంచి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

గుమ్మఘట్ట డిసెంబర్ 15 ప్రభాతవార్త

తహశీల్దార్ రజాక్ వలి కు వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ నాయకులు రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ రజాక్ వలి కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....ధాన్యం పత్తి మొక్కజొన్న అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోపాటు రాష్ట్రప్రభుత్వం బోనస్‌ప్రకటించి కొనుగోలు చేయాలి భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకుగాను ఆరుకోట్ల పైచిలుకు గోనేసంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నది.కొనుగోలు కేంద్రం రైతు సేవ కేంద్రం రవాణా ఇన్చార్జిలు కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్‌కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నారు దీంతో 75 కేజీల బస్తాలు 1200 రూపాయలకు అమ్ముకొని బస్తాకు 400 నుంచి 500 వరకు నష్టపోతున్నారు.రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టార్లు మొక్కజొన్న సాగయింది సుమారు 13 లక్షలు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా . భూమిలేని కవులు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వార్డు బ్యాంకు రుణాలు వ్యవసాయ ఉద్యాన తదితర అన్ని రకాల పథకాలు అమలు చేయాన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలన్నిటిని మార్పు చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలి అదేవిధంగా వ్యవసాయ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కవులు రైతు కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి గుమ్మగట్ట మండల ఇన్చార్జి రామాంజనేయులు వెంకటేశులు. తిప్పేస్వామి రామాంజిని .రామ్ దాస్ నాగరత్నమ్మ తిమ్మక్క గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

కంబదూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల హక్కుల కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. ఆయన త్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనరసింహులు, మండల విద్యాధికారి ఉమాపతి, ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ శ్రీనివాసులు,సిఎస్ డీటీ రాజశేఖర్ ఏపిఎం రాజశేఖర్ , తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాముల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహశీల్దార్ బాలకిషన్

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

హిందూపురం టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఎస్,ఈ సంపత్ కుమార్‌ను కలిసిన రమేష్

హిందూపురం మండలం మలుగూరు గ్రామపంచాయతీలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సోమవారం విద్యుత్ శాఖ ఎస్,ఈ సంపత్ కుమార్ ను మలుగురు సర్పంచ్ రమేష్ పుట్టపర్తి లో కలిశారు. పంచాయతీ పరిధిలోని మలుగూరు, నందమూరి నగర్, రంగాపురం,గ్రామాలలోవిద్యుత్ సౌకర్యం లేక స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, నందమూరి నగర్ లో విద్యుత్ స్తంభాలు పాతవి కావడంతో గాలి వానలకు వైర్లు తెగే కిందకు పడుతున్నాయని దీంతో గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. రంగాపురం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగావిరిగిపోయినస్తంభాలను పునరుద్ధరించకపోవడంతో గ్రామస్తులు వైర్లను కట్టెల సాయంతో ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. మణుగూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని బీసీ కాలనీలో ప్రజలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం లేదని సంబంధిత అధికారులపై ఎస్సీకి ఫిర్యాదు చేశారు. విద్యుత్ కనెక్షన్ కావాలంటే ప్రజలు నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ఎస్సీ దృష్టికి తీసుకువెళ్లారు.

ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో భాగస్వాములు కండి

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని మంగళవారం ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన ఇంధన పరిరక్షణ ర్యాలీలో ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని విద్యుత్తు ఉపకరణాల వినియోగంలో కూడా నాణ్యమైన వాటిని వినియోగించి భావితరాలకు ఉపయోగపడే విధంగా ఇంధన విద్యుత్తును పొదుపుగా వాడాలన్నారు ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం చేపట్టిన వారోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈరోజు పొదుపుగా వినియోగించిన ఇంధన విద్యుత్తు భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు ఇంట్లో కానీ కార్యాలయాలలో కానీ విద్యుత్ తో పని లేనప్పుడు స్విచ్ ఆఫ్ ఉంచుకునాలన్నారు.అవగాహన ర్యాలీలో ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చాలన్నారు.

విభజన వద్దు ఉమ్మడి పంచాయితీ ముద్దు

అధికారులకు వినతిపత్రం సమర్పించిన ములకలేడు గ్రామప్రజలు

వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ ప్రజలు

శెట్టూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం2011జనాభా లెక్కన ప్రకారం గ్రామ పంచాయితీల విభజన అంశం ప్రస్తావన జరుగుతున్నది.అయితేమండల పరిధిలో ములకలేడు మేజర్ పంచాయితీని అప్పట్లో ప్రభుత్వమే తీర్మానించినది వాస్తవమే ఇటీవలే ప్రభుత్వం పంచాయతీల విభజనకు శ్రీకారం చుట్టింది. ఈ విభజనకు ములకలేడు గ్రామ పంచాయితీ ప్రజలు సుముఖత చూపలేదని సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నిర్వహించిన గ్రీవిన్స్‌డే లో గ్రామ ప్రజలు ఎంపీటీసీ జియల్.నింగప్పలు కలసి తహసీల్దార్ ఈశ్వరమ్మ ఎంపీడీఓ జిలానీభాషాలకువినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. విభజన జరిగితే గ్రామ పంచాయితీకి తీవ్రనష్టం వాటిల్లుతుందని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓ జిలానిభాషా మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామస్థులు ఉపసర్పంచ్ ఆకుల ఏర్రిస్వామి,ఈరన్న,టీజె.నరసింహ మూర్తి, లింగారెడ్డి లోకేస్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కల్చరల్), డిసెంబరు 15, ప్రభాతవార్త

భవిష్యత్ తరాలకు సుస్థిరమైన జీవన విధానం అందించాలంటే ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సత్యమ్మ గుడి వద్ద జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 20 వరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. "ఇంధనం పొదుపు చేద్దాం – భావితరాలకు వెలుగునిద్దాం" అనే నినాదంతో సత్యమ్మ గుడి వద్ద ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్, కలెక్టరేట్, గోకులం మీదుగా గణేష్ సర్కిల్ నందలి పవర్ హౌస్ వరకు కొనసాగింది. ఇంధన వనరులు పరిమితమైనవని, వాటిని సమర్థవంతంగా వినియోగించినప్పుడే ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరం లేని సమయంలో లైట్లు, పంకాలు ఆపడం, విద్యుత్ పొదుపు పరికరాల వినియోగం, పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించడం ద్వారా ప్రతి కుటుంబం ఇంధన పొదుపులో భాగస్వాములవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

కనేకల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తనప్రాణాలనుఅర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని కనేకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంపీడీవో విజయసింహ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రజలకోసం చేసిన ఆమరణ నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్మరణీయమని, ఆయనత్యాగఫలితంగానే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. పొట్టిశ్రీరాములు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలనారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ. 92.50 కోట్ల పనులకు శ్రీకారం

50 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ

పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ తదితరులు

హిందూపురం డిసెంబర్ 15 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీకి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా విడుదల చేయించిన రూ. 92.50 కోట్ల నిధుల పనుల్లో మొదటి వర్క్ ప్రారంభమైంది. పట్టణంలోని హోండా షోరూం పక్కన ఉన్న దారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలను కేటాయించగా దీనికి సంబంధించిన పనులను పనులను మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పిఏ లు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తదితరులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు మొదలగు అభివృద్ధి పనులతో సుందరీకరణ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఎం ఇ దస్తగిరి, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వైద్య చికిత్సలకు చేయూత

హిందూపురం డిసెంబరు 15 ప్రభాతవార్త

నగదు అందిస్తున్న చక్రవర్తి

పట్టణంలోని సత్యనారాయణ పేటకి చెందిన ఆంజనప్పకు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఉప్పర సగర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మణి ప్రియ, హిందూపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి(చక్రి) బాధితుడు నివాసానికి వెళ్లి పరామర్శించారు. జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ సూచనల మేరకు ఆంజనప్ప వైద్య చికిత్సల కోసం ఆయన కుమారుడు చైతన్య కు రూ. 5,000 చక్రవర్తి ఆర్థిక సాయం చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే సురేంద్రబాబు సహకారంతో పట్టణ అభివృద్ధిని సాధిద్దాం

మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న చైర్ పర్సన్ గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణఅభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సహకారంతో ప్రతి ఒక్కరు కలసి పనిచేసి అభివృద్ధిని సాధిద్దామని నూతన చైర్పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్ పేర్కొన్నారు సోమవారం ఆమె స్థానిక కార్యాలయంలో కార్యాలయసిబ్బందితో కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ పట్టణంలో ఏఏ కాలనీలలో ఏఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషిచేయాలన్నారు ఆయా వార్డులలో తాగునీరు వీధి దీపాలు మురికి కాలువల నిర్వహణ తదితరసమస్యలను ప్రధానంగాగుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరు తక్షణమే కార్యచరణ రూపొందించాలన్నారు ఇకనుంచి ఆయా వార్డులలో ఉదయాన్నే గుడ్ మార్నింగ్ కళ్యాణదుర్గం కార్యక్రమంతో ఉదయాన్నే ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి ఏఏ కాలనీలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తానని ఆమె తెలిపారు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి రాబోవు కాలంలో పు తీరు తెన్నులను మార్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయబోమని సంకల్పించిన తల్లిదండ్రులను అభినందించిన జిల్లా కలెక్టర్ ఏ.శాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి

తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయమని సంకల్పించి బాండ్ రూపంలో "మేము సైతం" అంటూ ముందుకు వచ్చిన బాలికల తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం స్థానిక పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ సమావేశం హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బాలికల తల్లిదండ్రులు బాండ్ రూపంలో తమ పిల్లలకు జీవితాలను బాల్యవివాహాలకు బలి చేయమని హామీ ఇస్తూ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమే కాకుండా బాలికల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని స్పష్టం చేశారు. బాల్యవివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సత్యసాయి జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మోర్య భరద్వాజ్, డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, ఐసీడీఎస్ పీడీ ప్రమీల, డీఎంహెచ్‌వో ఫిరోజ్ బేగం, డీపీఓ సమత, డీసీపీఓ మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళీధర్, కౌన్సిలర్ శివలతతో పాటు తల్లిదండ్రులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బేస్ బాల్ జాతీయ టోర్నమెంట్ కి ఎంపికైన క్రీడాకారినికి కలెక్టర్ సన్మానం

తాడిమర్రి డిసెంబర్ 15 (ప్రభాతవార్త)

స్వాతిని సన్మానించిన సత్యసాయి జిల్లా కలెక్టర్

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న స్వాతి బేస్ బాల్‌లో అంచలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయికి ఎంపిక అయినా సందర్భంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఘనంగా సన్మానించి జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ, పి ఈ టి కవిత తదితరులు పాల్గొన్నారు.

లాయర్ లోకనంద సేవలు మరువలేనివి

ఆ కుటుంబానికి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందన్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

లాయర్ లోకానంద పార్థివదేహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ విప్

ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి లోకనంద న్యాయసేవలు మరవలేనివని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. ఆయన మృతి తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. రాయదుర్గం పట్టణంలో లోకనంద భౌతికకాయానికి సోమవారం ఆయన పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా లోకనందతో తన వ్యక్తిగత సంబంధాలను ఎమ్మెల్యే వివరించారు. ఆఖరి వరకు సామాజిక సేవా దృక్పథంతోనే న్యాయ వృత్తిలో కొనసాగారన్నారు. భూమి లేదా క్రిమినల్ తగాదాలు ఉన్నాయని ఆయన్ను ఎవరు కలిసినా... ఎప్పుడు తనకు ఇంత డబ్బు ఇస్తేనే కేసు వాదిస్తానని డిమాండ్ చేయలేదన్నారు. డబ్బు కోసం ఏనాడు తాపత్రయపడే వ్యక్తి కాదన్నారు. క్లైంట్ ఆర్థిక పరిస్థితి, వాతావరణం ఇవన్నీ తెలుసుకొని వాళ్లకు న్యాయ సాయం చేసే వారన్నారు. ముఖ్యంగా 2019 24 మధ్యన జగన్మోహన్ రెడ్డి ఆరాచకమైన పరిపాలనలో ఎంతో మంది తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన, స్వయంగా తనపైన అనేక అక్రమ కేసులు బనాయించారన్నారు. ఐతే ఏ రోజు తనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులతో కాని, కార్యకర్తలతో కాని నయాపైసా కూడా తీసుకోకుండానే వాదించారన్నారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు, పార్టీ పరంగా తెలుగుదేశం పార్టీకి, ఒక మంచి వ్యక్తి పరంగా రాయదుర్గం పట్టణానికి, ఈ నియోజకవర్గానికి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా తెలుగుదేశం పార్టీ పరంగానూ, వ్యక్తిగతంగాను ఎప్పుడూ తోడుగా నిలుస్తామన్నారు. ఆయనలేని లోటు తీర్చలేనిదని, ఆబాధ నుంచి త్వరగా ఆ కుటుంబం కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

బిపిఎస్, ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకోండి

- కమిషనర్ మల్లికార్జున పిలుపు - అవగాహన ర్యాలీ

ర్యాలీలో కమిషనర్ తదితరులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బిపీస్) 2025, అదే విధంగా ఆక్రమలే అవుట్లను సక్రమం చేసుకోవాడానికి ఎల్ఆర్ఎస్ పథకాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ము న్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలపై పట్టణ వాసులకు అవగాహన కల్పించడం కోసం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధ్వర్యంలో సోమవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, మున్సిపల్ ఉద్యోగులు ఎన్టీఆర్ సర్కిల్ నుండి గురునాథ్ సర్కిల్ మీదుగ మున్సిపల్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సద్భవన్ సర్కిల్ లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడానికి కోసం బిపిఎస్ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 1985 జనవరి 1వ తేదీ నుంచి 2025 ఆగస్టు 31 వరకు అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన భవనాలతో పాటు అనుమతులు పొంది నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసిన భవనాలన్నింటిని ఈ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చు అన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో దాదాపు 400 వరకు అక్రమ నిర్మాణాలు

రైతులకు యూరియా పంపిణీ

యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం వైద్యం డిసెంబర్ 15 ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గం జనసేన బాధ్యులు రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ కొత్త చెరువు మండల పరిధిలోని కొదపగాని పల్లిలో కేశవపురం సింగిల్ విండో చైర్మన్ బాబయ్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో కలిసి వ్యవసాయం మీద సేంద్రి య వ్యవసాయం మీద చర్చించి వారి సమస్యలు విని అధికారులతో కలిసి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్ జనార్ధన్ నాగేంద్ర సోమశేఖర్ గంగాద్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఈనెల 18న ద్విచక్ర వాహనాల వేలం

అనంతపురం వైద్యం డిసెంబర్ 15 ప్రభాతవార్త

అనంతపురం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈనెల 18 తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేస్తామని అనంతపురం ప్రోసిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని వాహనాలు తీసుకోవాల్సిందిగా కోరారు. మిగతా వివరాల కొరకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్, అనంతపురము నందు సంప్రదించాలని తెలిపారు

మేజర్ పంచాయతీలోని నీటి సమస్య తీర్చిన సర్పంచ్

.పట్రవాండ్లపల్లిలో నూతన బోరు పంపు వేస్తున్న వేస్తున్న సర్పంచ్

నల్లచెరువు, డిసెంబర్:15 ప్రభాతవార్త

మండల పరిధిలోని పట్రవాండ్లపల్లి నల్లచెరువు సినిమాను గుట్ట వీధిలో కొద్ది కాలం నుంచి బోరు కాలిపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడడంతో సర్పంచ్ పంచ రత్నమ్మ, చొరవ తీసుకుని కొత్త మోటర్ పంపు బిగించి ప్రజలకు నీటి సమస్య పరిష్కరించారు . కాలనీ వాసులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద స్థలాలను పరిశీలించిన సీఐ శివరాముడు

పరిశీలిస్తున్న సిఐ శివరాముడు

ముదిగుబ్బ. డిసెంబర్ 15. ప్రభాతవార్త. మండల పరిధిలోని అనంతపురం కదిరి జాతీయ రహదారిపై తరచూ గా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను సోమవారం ముదిగుబ్బసి శివరాముడు తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముదిగుబ్బ పరిధిలోని సంకేపల్లి క్రాస్. కృష్ణాపురం క్రాస్. జెకె పల్లి క్రాస్ తదితర ప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో ఆయా ప్రమాదకర మలుపులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి కావడంతో రోడ్డు మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఐ వివరాలు సూచించారు. ముఖ్యంగా కృష్ణాపురం క్లాసు వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో అక్కడ దుకాణదారులను పిలిపించి వారితో చర్చించారు. ఈ ప్రాంతంలో అనుకోకుండా ఏమైనా ప్రమాదాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారికి సూచించారు. ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకో వడం ద్వారా రహదారిపై ప్రయాణించే వాహనదారుల భద్రతను కాపాడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు సిఐ తెలిపారు. అవసరమైన చోట్ల సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

రైతులకు మద్దతు ధర ఒట్టిదేనా..!

తహసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న సీపీఐ నాయకులు

యాడికి (తాడిపత్రి), డిసెంబరు15,ప్రభాతవార్తః

మొన్నటి వరకు మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వ మాటలు ఒట్టిమాట లేనని తేలిపోయిందని సీపీఐ నాయకులు ఎద్దేవా చేశారు. మొక్కజొన్న, పత్తి, అరటి పంటలకు మద్దతు ధర లేక అన్నదాతల అవస్థలు వర్ణనాతీతమని, ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల టన్నుల ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి మోసం చేసిందని వారు ఆరోపించారు. సీపీఐ, రైతు సంఘం నాయకులు ఈ మేరకు మండల స్థాయిలో జరిగిన పీజీఆర్ఎస్‌లో తహసీల్దార్ దృష్టికి పలు రైతు సమస్యలను తీసుకొనిపోయారు. గోనె సంచులు సరఫరా చేయలేక, తేమ శాతం, రంగు మారిందనే సాకుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందు లకు గురిచేస్తున్నారని వారు విమర్శించారు. ప్రభుత్వం మొక్కజొన్న మద్దతు ధర క్వింటాలుకు రూ. 2,200 లు ప్రకటి స్తుందనే అధికారుల మాటలు నమ్మి ధాన్యాన్ని ఇంటి వద్దనే ఎక్కువ రోజులు కాపాడుకుంటూ ఎదురుచూసిన అన్నదాతలకు అడియాసే ఎదురైందని, దిక్కుతోచని స్థితిలో రూ. 1,800 లకే అమ్ముకోవాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులకు అందినకాడికి అమ్ముకోవాల్సి వస్తోందని వారు ఆక్రోశం వ్యక్తం చేశారు. వినతి పత్రమిచ్చినవారిలో సీపీఐ, రైతు సంఘం నాయకులు మహమ్మద్ రఫి, శ్రీరాములు, బండారు రాఘవ, వడ్డె రాముడు, రసూల్, శివన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

అమరజీవి పొట్టి శ్రీరా ములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసిల్దార్ కార్యాలయము సిబ్బంది .

నల్లచెరువు డిసెంబర్: 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాల యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రవి నాయక్ అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా తెలుగు జాతికి ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, తాసి ల్దార్ .కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

మినర్వా స్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త నగరంలో అశోక్ నగర్‌లోని ..మినర్వా హైస్కూల్.. విద్యార్థి ..బి. వాంజ్మయ్ షణ్ముఖ నం దన్.. రాష్ట్ర స్థాయి కూచిపూడి నృత్య పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకి గర్వకారణమయ్యాడు. ఆంధ్ర డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన ..స్టేట్ లెవెల్ కూచిపూడి డాన్స్ పోటీలు.. ..ఆర్డిటి ఇండోర్ స్టేడియం.. వేదికగా ..2025 డిసెంబర్ 14న ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న వాంజ్మయ్ షణ్ముఖ నందన్ అత్యుత్తమ నృత్య ప్రదర్శనతో ....ద్వితీయ బహుమతి.. సాధించి, ..నేషన ల్ స్థాయి పోటీ లకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మినర్వా మరో హైస్కూల్ కరస్పా డెంట్ భాస్కర్ రెడ్డి .. విద్యార్థిని అభినందించారు. ఆయ న మాట్లా డుతూ, చదువుతోపాటు నృత్యం, సంగీతం వంటి కళలు కూడా విద్యార్థుల.మనోవికాసానికి, వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి.. ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన ఈ విజయానికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యా యులు, సహవిద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు మార్గదర్శకం

టిడిపి సీనియర్ నాయకులు యాట వెంకటసుబ్బన్న

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శింగనమల డిసెంబర్ 15 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని టిడిపి సీనియర్ నాయకులు. టిడిపి జిల్లా మాజీ లీగల్ సెల్ కార్యవర్గ సభ్యులు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యుడు యాట వెంకట సుబ్బన్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు కేశవ నాయుడు. సీనియర్ న్యాయవాదులు సాయినాథ్. దస్తగిరి. ఆంజనేయులు. పుల్లప్పతో కలిసి కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం శ్రీ పొట్టి శ్రీరాములు గారు చూపిన అచంచల దీక్ష, స్వార్థరహిత త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితమైందని, ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని మహనీయుడని పేర్కొన్నారు.

మానవ, వన్యప్రాణుల సంఘర్షణను నివారించడానికి సమన్వయం అవసరం: డాక్టర్ కె.ఎన్. బసవరాజ్

బళ్లారి డిసెంబర్ 15 ప్రభాతవార్త: అటవీ శాఖ మరియు పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే మానవవన్యప్రాణుల సంఘర్షణను నివారించవచ్చని బళ్లారి డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ కె.ఎన్. బసవరాజ్ అన్నారు. వన్యప్రాణుల చట్టం మరియు నేరాల శాస్త్రీయ దర్యాప్తుకు సంబంధించి అటవీ శాఖ తీసుకోవాల్సిన చర్యలపై బళ్లారి ప్రాంతీయ విభాగం అటవీ అధికారులు మరియు పశుసంవర్ధక శాఖ పశువైద్య అధికారుల కోసం శుక్రవారం అటవీ శాఖ నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాప్‌లో పాల్గొన్న తర్వాత ఆయన మాట్లాడారు. కర్ణాటక అటవీ చట్టం, సమాచార హక్కు చట్టం మరియు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సేవా నియమాల గురించి కూడా వర్క్‌షాప్‌లో సమాచారం అందించారు. వన్యప్రాణుల నేర నియంత్రణ బ్యూరో అసిస్టెంట్ డైరెక్టర్ శేషాద్రి, ఆరోగ్య శాఖ అధికారి వెంకటేష్ మరియు రిటైర్డ్ డిసిఎఫ్ సిఎం అమ్మన్నవర్ ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్‌లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉప్పర్, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శరణ్ కుమార్, అటవీ శాఖ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వార్డులో పర్యటించిన కౌన్సిలర్ రంగనాథరెడ్డి

సమస్యలను తెలుసుకుంటున్న కౌన్సిలర్ రంగనాథరెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 13వవార్డులో సోమవారం వార్డు కౌన్సిలర్ రంగనాథరెడ్డి పర్యటించారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిల ఆదేశాల మేరకు కౌన్సిలర్ రంగనాథరెడ్డి వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారిస్తామని ఆయన ప్రజలకు తెలియచేశారు.

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం

: భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్లూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 113 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, మూల వెంకటసుబ్బయ్య, పామిరెడ్డి శేషారెడ్డి, వి.వెంకటస్వామి, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీచక్రభీమలింగేశ్వరుడు

శ్రీచక్రభీమ లింగేశ్వ రున్ని అలంకరిం చిన దృశ్యం

పెద్దపప్పూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపంపకాల్లో మోసం చేశారంటూ గ్రీవెన్స్‌లో పిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఆమడగూరు మండలం జెకేపల్లి గ్రామంలో జరిపిటి లక్ష్మన్నకు ముగ్గురు భార్యలు ఉండగా వారిలో మూడో భార్య మరణించింది, మొదటి భార్య జరిపిటి పాపులమ్మకు ఆస్తిపంపకాల్లో మోసం చేశారంటు సోమవారం గ్రీవెన్స్‌లో తహశీల్దార్ రామనాథ్ండ్డికి ఫిర్యాదు చేసింది. ఖాతా నెంబర్ 1289లో 11 ఎకరాలు రెండవ భార్య జరిపిటి రామలక్ష్మమ్మ పేరిట పట్టాదారు పాసుపుస్తకం గతంలోని అధికారులు మొదటి భార్య పాపులమ్మకు అన్యాయం చేసి 85 సెంట్లు మాత్రం ఒన్‌బి చేశారని తహశీల్దార్ ఎదుట విన్నవించింది, దీనిపై స్పందించిన తహశీల్దార్ రికార్డులు పరిశీలించి తగు న్యాయం చేస్తామని ఫిర్యాదురాలుకు తెలిపారు.

ఘనంగా ఆదినారాయణస్వామి జయంతి ఉత్సవాలు

అమడగూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

కర్ణాటక సరిహద్దులోని బిల్లుర్ పంచాయతీ కల్లేపల్లిలో ఆదినారాయణస్వామి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్పస్వామి మాలదారులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆరాధ్య దైవమైన శ్రీకల్లేపల్లి ఆదినారాయణస్వామి జయంతి వేడుకలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పాశం నాగరంగస్వామి

పాశం నాగరంగస్వామి

పెద్దవడుగూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పెద్దవడుగూరు మండల మల్లేపల్లి గ్రామానికి చెందిన పాశం నాగరంగ స్వామిని ఎంపిక చేశారు. అనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా యాదవ కులం కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి తన సేవలను గుర్తించి పాశం నాగరంగస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పాశం నాగరంగస్వామి మాట్లాడుతూ తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన యాదవ సోదరులందరికి రుణపడి ఉంటానని, యాదవ్ కులం అభివృద్ధి కోసం బాధ్యతగా పని చేస్తానన్నారు. అనంతరం పలువురు పాశం నాగరంగ స్వామికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరినాథ్‌యాదవ్, ఆనంద్‌యాదవ్, హరీష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలుపరచాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

యాడికి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు పరచాలని కోరుతూ సిపిఐ నాయకులు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి సోమ వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయ కులు మాట్లాడుతూ ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. వ్యవసాయ ఉద్యాన తదితర అన్ని రకాల పథకాలు అమలు చేయాలని మార్కెట్‌లో ధరలు పడిపోయి నష్టపోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలని, తుఫాను అధిక వర్షాలు వరదలు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలని ఉచిత పంటల బీమా పథకం అమలు పరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయం వ్యవసాయ రుణాలన్నిటిని మాఫీ చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు సీడ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. మద్దతు ధరలను ప్రకటించి ఆక్వా రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రంను సిపిఐ నాయకులు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి అందచేశారు. మండల కేంద్రంలోని చందన రోడ్డు పిన్నేపల్లి రోడ్డు నందు జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు పట్టాలు ఇంటి నిర్మాణాలు చేసుకున్న అర్హుల జాబితాను ఇవ్వాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్‌రఫీ, సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, నబిరసూల్, రామసుబ్బారెడ్డి, సుబ్బారావు, శివశంకర్, చిన్న కుల్లారెడ్డి, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అక్కమహాదేవతల గ్రామోత్సవం

అక్కమహాదేవతలను అలంకరించిన దృశ్యం

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో సోమవారం శ్రీఅక్కమహాదేవతల గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పుట్లూరు రోడ్డులోని శ్రీఅక్కమహాదేవతల ఆలయంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 కలశాలను ముత్తైదువులు తలలపై ధరించి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. గ్రామోత్సవం ఆద్యంతం మేళతాళాల నడుమ అంగరంగవైభంగా సాగింది. ఈ గ్రామోత్సవం పుట్లూరు రోడ్డు, సిబి రోడ్డు, మెయిన్‌బజార్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మినారాయణ, శేషఫణి, పెద్దఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి విశేషపూజలు

ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని కడపరోడ్డులో వెలసిన శ్రీయోగివేమన ఆశ్రమంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు విష్ణుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, వివిధ పుష్పాలు, పండ్లు, వడమాలలతో అలంకరణ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పుట్లూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పుట్లూరు మండల డిప్యూటీ తహశీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్రంలో 2,50 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగు అయిందని, దాదాపు 13 లక్షల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారని, మద్దతు ధర క్వింటాకు 2,400 రూపాయలు ఉన్నప్పటికీ వ్యాపారస్తులు 1600 నుంచి 1700తోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. అనంతపురం జిల్లాలో లక్షలాది రూపాయలు అప్పులు చేసి రైతులు అరటి పండిస్తే పంట చేతికి వచ్చినాక కిలో ఒక్క రూపాయి, కూడా ధర రావటం లేదని, వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి రైతుల ఆదాయాన్ని గండి కొడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో అరటి రైతులు ఉన్నారన్నారు. వ్యవసాయం ఉద్యాన పంటలతో పాటు ఆక్వా రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందన్నారు. ఎగుమతి, దిగుమతి విధానాలు స్వదేశ రైతాంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని, ఇది చాలదన్నట్లు రైతు ప్రయోజనాలకు నష్టం చేసే విధంగా సీడ్ బిల్లు, విద్యుత్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం విచారకరమన్నారు. ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలకు కొనుగోలు నిబంధనలు సడలించి, మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని, అరటి రైతులకు న్యాయం చేస్తామని, ఉల్లి రైతులకు ఎకరారుకు 50 వేలు ఇస్తామని, భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేలు అందజేస్తామని అనేక వాగ్దానాలు చేశారన్నారు. వీటిని ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కావున వెంటనే అరటి రైతులను ఆదుకుని ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బాలు, డిహెచ్‌పిడి మండల అధ్యక్షులు పెద్దన్న, నడిపి నారాయణ, దేవరాజు, పుట్లూరు నారాయణ, మీసాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బైకుర్యాలీలో పాల్గొన్న వైసిపి మండల నాయకులు

ర్యాలీగా తరలివెళుతున్న వైసిపి నేతలు

పుట్లూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ప్రతులతో సోమవారం అనంతపురంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆ పార్టీ వైసిపి పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్ సాకే శైలజానాథ్ నాయకత్వంలో అనంతపురంలోని రెండవ రోడ్డులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ఫ్లై ఓవర్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీద

04ATP15_04ATP15.qxd 15-12-2025 PM 11:04 Page 1

రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం గిట్టుబాటు ధరతో ప్రభుత్వం కొనుగోలు ఎక్కడ చేస్తోంది ?

- సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు దివాలా పరిస్థితుల్లోకి వెళ్లారని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండు చేస్తూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యం లో బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు భారీ నిరసన కార్యక్ర మం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాళ్యం నారా యణస్వామి, చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిస్తున్న పత్తి, అరటి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి తదితర ఏ పంట కూ గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదని ఆరోపించారు. దీని ఫలితంగా జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అనంత పురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని చెప్పిన ప్రభుత్వం మాటలో s పరిమితమైందని, రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యాలు, మద్దతు ధరలు కల్పించడంలో పూర్తిగా విఫలమైం దని తెలిపారు. ప్రభుత్వ వైఫల్య ంతో వ్యాపారస్తులు సిండికేట్లుగా మారి ధరలను తీవ్రంగా తగ్గిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరో పించారు. ఇప్పటికైనా ప్రభు త్వం జోక్యం చేసుకుని ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు ప్రకటించి నేరుగా కొను గోలు చేయా లని, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను పరామర్శి ంచి ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించి అప్పులు మాఫీ చేయాలని డిమాండు .చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు బండి రామకృష్ణ, దుర్గ ప్రసాద్, రైతు సంఘం నాయ కులు రాము, ఆనందు, రాజు, రెడ్డప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, కుల్లా యప్ప, వెంకట్రాముడు, నరసిం హరెడ్డి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

అనంతలో వైసిపి బైక్ ర్యాలీ గ్రాండ్ సక్సెస్

- కార్యకర్తల్లో ఉత్తేజానిచ్చిన బైక్ ర్యాలీ - బైక్ ర్యాలీలో రెండు వర్గాల మధ్య గొడవ

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేక ంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రమైన అనం తపురంలో సోమవారం చేపట్టిన బైక్ ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది.. రాయ దుర్గంవైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి మినహా అన్ని నియోజక వర్గాల సమన్వ యకర్తలు హాజర య్యారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి క్రియాశీలక కార్యకర్తలు, నాయకులు హాజరు కావడంతో బైక్ ర్యాలీ వైసీపీ అభిమానులు ఉత్తేజపరిచింది. అనంత లో వేలాది బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది.. అయితే బైక్ ర్యాలీలో భాగంగా రెండు వర్గాల మధ్య చిన్నపాటి గొడవ చోటు చేసుకో వడం చర్చనీయాంశంగా మారింది.

వైసీపీ బైక్ ర్యాలీ అనంతపురం నగరం లోని క్లాక్ టవర్ వద్దకు వచ్చిన సమయంలో మేము ముందు వెళ్ళాలి మే ము ముందు వెళ్ళాలి అని పట్టుదలకు పోయి అనంతపురం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి రెండు వర్గాలు గొడవపడ్డాయి. అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి,వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా నేత అయిన కార్పొ రేటర్ సాకే చంద్ర వర్గాల గొడవ జరిగినట్లు సమాచారం . ఆదిలోనే పోలీ సులు స్పందిం చడంతో గొడవ సద్దుమణిగిపో యింది. వైసీపీలో నేతల మధ్య గత కొంత కాలంగా ఉన్న అసంతృప్తులు, విభేదాలు బైక్ ర్యాలీ సందర్భంగా బయట పడినట్లు అయ్యింది .కాగా వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవ ర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్క రాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ, నియో జకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజ నాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిం దరెడ్డి, గుం తకల్లు సమన్వ యకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్ర తిని ధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహ దారి పొడవునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతి రేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తిం చారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెప లాడాయి. పాతూరులో మహా త్మా గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరా యస ముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యా లయానికి తరలిం చారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా నేతలు, నియోజకవర్గ సమన్వయకర్తలు మాట్లాడుతూ వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యా యని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం లో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడు తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చు కునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అహుడ మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, వైసిపి జిల్లా నేతలు నార్పల సత్యనారాయణ రెడ్డి, అనంత చంద్రారెడ్డి, నదీమ్, ఎల్.ఎం.మోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వర నాయుడు, ఉపేందర్ రెడ్డి, కే.వి.రమణ, తరిమల గోకుల్‌నాథ్ రెడ్డి , వెంకట్రా మిరెడ్డి, ముంబై రమేష్ తదితరులు ఎక్కువ మంది పాల్గొనడం విశేషం..

కుటుంబ సభ్యులతో కలిసి అఖండ 2 సినిమా వీక్షించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

అనంతపురం, డిసెంబర్ 15, (ప్రభాతవార్త బ్యూరో)

అఖండ2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉం దని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీ పీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయ ంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ2 సినిమా వీక్షిం చారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడు తూ అభిమా నుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయ పాటి తీశారన్నారు. అఖండ1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుం దన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటు ందో చూపిం చారన్నారు. సనా తన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడ టం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.



అఖండ2 సినిమా వీక్షించడానికి వచ్చిన ఎంఎల్ఏ పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

పొట్టి శ్రీరాములు తరతరాలకు మార్గదర్శకం - జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), డిసెంబరు 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు, ఆదర్శాలు తర తరాలకు మార్గదర్శకమని జిల్లా కల క్టర్ ఏ. శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాల యంలోని పిజి ఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్‌తో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పా ంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లా డుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరా ములు చూపిన అచంచల దీక్ష, స్వార్థరహిత త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన జీవితం ప్రజాసేవకు అంకితమై ందని, ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలను సై తం లెక్కచేయని మహనీయుడని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ పొట్టి శ్రీరా ములు ఆశయాలను స్ఫూర్తిగా తీసు కొని ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, బా ధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఘన ంగా నివాళులు అర్పించారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివా ళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

మండల స్థాయిలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో తప్పకుండా హాజరు కావాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.

అనంతపురం రూరల్ , డిసెంబర్ 15 ప్రభాతవార్త :

మండల స్థాయిలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తహసీల్దార్,కార్యాలయంలో తప్పకుండా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం నుంచి ఏపీ స్వాన్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఉపాధి హామీ పథకం, ఎపిఎంఐపి, హౌసింగ్, 10వ తరగతి పరీక్షలు, సానుకూల ప్రజా అవగాహన,అన్నాక్యాంటీన్లు, పారిశుద్ధం, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంజం ుగుతున్నాయనిప్రజలకుతెలియజేయాలని, అందరూ డివిజనల్ అధికారులు ఆర్డీవో కార్యాలయంలో, మండల అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలన్నారు.

ఎవరైతే అధికారులు రాలేదో వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్,జరుగుతాయని ప్రజలందరికీ తెలపాలని, దీనిపై గ్రామాల్లో టాంటాం వేయించాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఆర్ఓఆర్ కేసులు వస్తున్నాయని, సంబంధిత అర్జీదారులకు నోటీసులు జారీ చేయాలని, ప్రతిరోజు సమయం కేటాయించి అన్ని ఆర్ఓఆర్ కేసులనుపరిష్కరించ ాలన్నారు. ఆర్ఓఆర్ కేసులను ఆర్డీఓల స్థాయిలోనే పరిష్కరించాలని, కేసులు పెండింగ్ ఉన్నాయని కలెక్టరేట్, కిరాకూడదన్నారు. ఇందుకు సంబంధించి పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్ ఆర్డీవో కార్యాలయాలకు రావడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కూలీల మొబిలైజేషన్ చాలా ముఖ్యమని, ఇందుకు సంబంధించిన లక్ష్యం పూర్తి చేయాలన్నారు. కూలీ లు ఉపాధి పనులకు వచ్చేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఇందులో నిర్లక్ష్యం ఉండరాదని ఆదేశించారు. యావరేజ్ వేజ్ కు సంబంధించి జిల్లా యావరేజ్ 282 రూపాయలు ఉందని, ఉరవకొండ, రాయదుర్గం మండలాల్లో 273 రూపాయలు, నార్పల, సింగనమల మండ లాల్లో 274 రూపాయలు, బ్రహ్మసముద్రం, యాడికి మండలాల్లో 276 ఉందని, యావరేజ్ వేజ్ మరింత పెంచాలన్నారు. వందరోజుల హౌస్ హోల్డ్ మ్యాన్ డేస్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. 90 డేస్ హౌసింగ్ కి సంబంధించి ప్రతివారం 300 మ్యాన్ డేస్ పూర్తి చేసేలా చూడాలన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్లో బండ్ ప్లాంటేషన్,ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కోసం ప్రతిపాదనలుపంపించాలని, పల్లెవనాలు 31 గాను 14 పూర్తి చేయడం జరిగిందని, మిగిలినవి చేపట్టాలన్నారు. పశువుల షెడ్లకు సంబంధించి 900 లక్ష్యానికిగాను ఇంకా 249 గ్రౌండ్ చేయాల్సి ఉందని, పూర్తిస్థాయిలో 100 శాతం గ్రౌండ్ జరగాలన్నారు. ఫారంఫండ్లకు సంబంధించి 756 మంజూరులు తీసుకోగా, ప్రతి గ్రామ పంచాయతీలో కూడా ప్రతివారం ఒకటి చొప్పున గ్రౌండ్ చేసి వివరాలు యాప్ లో అప్డేట్ చేయాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్లు, కాంపోస్ట్ పిట్లు వేగంగా చేపట్టాలని, పీఎం కృషి సంచాయ్ యోజన కింద మంజూరులు త్వరితగతిన తీసుకోవాలన్నారు. హౌసింగ్ కార్యక్రమం కింద ఆర్ఎల్, ఆర్సి స్థాయిలో నిర్మాణంలో ఉన్న ఇళ్ల పూర్తి పై దృష్టి పెట్టి పనిచేయాలనిసూచించారు. పంచాయతీరాజ్ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్స్ ను పూర్తిస్థాయిలో వారం రోజుల్లోపు గ్రౌండింగ్ పూర్తి చేయాలని, అనంతరం ఫోటోలుపంపించాల న్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వారి సచివాలయ పరిధిలో ఏ ఇంజనీరింగ్ పని జరిగినా వారు ఖచ్చితంగా మానిటర్ చేయాలన్నారు. డిసెంబర్ 17వ తేదీ నుంచి జనవరి 15వ తేదీ వరకు హర్ ఘర్ జల్ నినాదంతో జల్‌అర్పన్,దివస్,కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,జిలా ్లవ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలని, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో డిసెంబర్ ఆరవ తేదీ నుంచి స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వందరోజుల యాక్షన్ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఇందులో ఉదయం అదనంగా 1గంట రెమిడీయల్ క్లాసెస్, సాయంత్రం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఇందుకు సంబ ంధించి మండల స్థాయిలో ప్రతి పాఠశాలకు అడాప్షన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలకునియమి ంచిన అడాప్షన్ అధికారి వచ్చే మూడునెలలకు వారికికేటాయించిన పాఠశాలలను వారానికి ఒకసారి తనిఖీ చేయాలని, పాఠశాలలో ప్రిన్సిపాల్ తో మాట్లాడాలని, అక్కడ నెలకొన్న చిన్న చిన్న సమస్యలుపరిష్కరించాలని, విద్యార్థుల అకాడమిక్స్ మైమానిటర్,చేయా లన్నారు. ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత ఉండేలా చూడాలని, పదవ తరగతి పరీక్షల్లో అందరూ పాస్ అవ్వాలని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కేఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, డ్వామా పిడి సలీమ్ భాష, జడ్పి సిఈఓ శివ శంకర్, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జియాలజికల్ సర్వే కోసం హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం పరిశీలన

మడకశిర టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

టైమ్ డొమైన్ విద్యుదయస్కాంత,అయస్కాంత భౌగోళిక సర్వేలను హెలికాప్టర్ ద్వారా నిర్వహించడం కోసం అధికారులు స్థలం పరిశీలన చేశారు. టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు హెలికాప్టర్ రిజిస్ట్రేషన్ నంబర్ వి.టి. ఆర్.ఆర్ హెచ్. తో పాటు, టైప్ హెచ్.125 కలిగిన హెలికాప్టర్ కోసం ఆపరేషన్ అనుమతి, ల్యాండింగ్, టేకాఫ్, పార్కింగ్ మరియు రాత్రి అనుమ తిని అందించాలని అధికారులను కోరారు. భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ కింద అనుబంధ కార్యాలయం అయిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రిమోట్ సెన్సింగ్ మరియు ఏరియల్ సర్వేస్, భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పైలట్ ప్రాజెక్ట్ కింద భారతదేశంలోని కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో గుర్తించబడిన ఖనిజ సంభావ్య ప్రాంతాలపై టైమ్ డొమైన్ ఎలక్ట్రోమాగ్నెటిక్ (ఐ.డి.ఇ.ఎం) మరియు అయస్కాంత డేటాను పొందేందుకు హెలిబోర్న్ సర్వేలను నిర్వహి స్తోంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో అవుట్‌సోర్స్ ఏజెన్సీ ద్వారా హెలిబోర్న్ సర్వే నిర్వహించబడుతోంది.

మెస్సర్స్ ఎక్స్‌కాలిబర్ మెక్‌ఫార్ ప్రైవేట్ లిమిటెడ్, మెస్సర్స్ ఎక్స్‌కాలి బర్ మల్టీఫిజిక్స్ గ్రూప్ ఎస్.ఎల్. కన్సా ర్టియం. (ఎక్స్‌కాలిబర్ గ్రూప్ హోల్డింగ్ కంపెనీ) మరియు మెస్సస్ గ్లోబల్ వెక్ట్రా హెలి కార్ప్ లిమిటెడ్‌ను గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ లిమిటెడ్ హెలికాప్టర్ హెలికాప్టర్ రకం హెచ్.125 తో గుర్తించబడిన ఖనిజ లక్షయ సంభావ్య ప్రాంతాలపై హెలి బోర్న్ సర్వే నిర్వహించడానికి ప్రాజెక్ట్ ఇంప్లిమెం టింగ్ ఏజె న్సీ గా ఎంపిక చేశారు. రిజిస్ట్రేషన్ నం బర్ వి.టి ఆర్ .ఆర్.హెచ్ ద్వా రా. ఆంధ్రప్రదే శ్‌లోని శ్రీ సత్య సాయి (పుట పర్తి) జిల్లాలోని కొన్ని ప్రాంతా లలో హెలిబోర్న్ సర్వే నిర్వహి స్తున్న నేపథ్యంలో గుర్తించబ డిన సంభావ్య ప్రాంతాలలో సర్వే నిర్వహించ నున్నారు. గతంలో, రాజస్థాన్ లోని సిరో హి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు మరియు ఒడిశాలోని సంబల్‌పూర్, డియోగఢ్, దెంక నల్ మరి యు జాజ్‌పూర్ జిల్లాలలో నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు హెలిబోర్న్ సర్వే జరిగింది. ఈ సర్వేలను మెస్సర్స్ గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ లిమిటెడ్, న్యూఢిల్లీ, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బెంగళూరులోని రిమోట్ సెన్సింగ్ ఏరియల్ సర్వే అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తుం ది.ప్రస్తుతం కళ్ళు మరి ఉన్నత పాఠశాల ఆవర ణంలో హెలికాప్టర్ ల్యాండింగ్స్ స్థలా న్ని పరిశీలిం చేశా రు.డిసెంబర్ 20 నుండి 2026 మే 31 వరకు ఈ సర్వే నిర్వహించన ున్నారు తాసిల్దార్ కళ్యాణ్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు ఈ కార్యక్రమంలో మం డల పార్టీ అధ్యక్షులు కల్లు మరి నాగరాజు డి ఈ ఖి లక్ష్మినారాయణ రెవెన్యూ ఇన్స్పెక్టర్, హై స్కూల్ హెడ్ మాస్టర్ వీఆర్వో, డీలర్ మధుసూదన్ ,అగ్రంపల్లి మారుతి రెడ్డి, పాల్గొన్నారు

హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం పరిశీలి స్తున్న అధికారులు, కన్సీనర్ నాగరాజు.

ప్రజా దర్బారును సద్వినియోగ పర్చుకోండి

ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నపం

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం రూపొందించిన ప్రజా దర్బారును సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విన్నవించారు. రాయదుర్గం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి విజన్ 2047 కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అం దులో ఐదుగురు సిబ్బందిని నియమించారన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో వచ్చిన అర్జీలను ఈ ఐదుగురి సభ్యుల బృం దం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు.

ఆయా శాఖల అధికారులతో సమన్వయ పరుచుకుంటూ వేటిని పరిష్కరించారు..? వేటిని పరిష్కరిం చలేదు. ? అందుకు కారణాలను అన్వేషిస్తుందన్నారు. ఆన్లైన్లో ఎమ్మెల్యే కూ డా పరిశీలించవచ్చన్నారు. తద్వారా యంత్రాంగం మరింత బాధ్యతగా, చురు గ్గా పనిచేస్తుందన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరిం చడానికి వీలవుతోం దని వివ రించారు. రాయదుర్గం నియో జకవర్గం లో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజాద ర్బార్ లో 332 అర్జీలను తాను స్వీకరిం చినట్లు వెల్లడిం చారు. అందు లో 141 ఫిర్యాదులను పరిష్క రించారని, మరో 189 వివిధ స్థాయిల్లో పరిశీలించడం జరు గుతుందన్నారు. వీటిలో 194 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబ ంధించినవే ఉన్నాయన్నారు. ఎక్కువగా కుటుంబ సభ్య ల మధ్య ఆస్తి భాగ పరిష్కారాలు, కొత్త పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు, సాగు హక్కు పట్టా, సర్వే హద్దులు గుర్తించడం తది తర అంశాలకు సంబం ధించినవి వచ్చాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వీటి పరిష్కారానికి అగ్ర తాంబూలం ఇస్తోందన్నారు. క్రమ పద్ధతిలో సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ సిస్టం పని చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు తమ సమస్యలు పరిష్క రించుకోవచ్చని ఆయన తెలియజేశారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలవ

ఎర్రవంకను ఆక్రమించింది వైసీపీ నేతలే

- ఆరోపించడం కాదు..! నిరూపించాలి..! - అక్రమమని నిరూపిస్తే తొలగింపుకు సిద్ధం - మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

తాడిపత్రి బైపాస్ రోడ్డు పక్కన ఉన్న ఎర్రవంకను వైసీపీ నేతలే ఆక్రమించి మాపైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఏర్రవంక అక్రమణకు గురైందని ఆరోపిస్తూ కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి ఎర్రవంక ప్రాంతాన్ని పరిశీలించి ఆరోపించడం కాదు ఆక్రమణకు గురైందని నిరూపించాలన్నారు. సోమవారం ఎర్రవంక ప్రాంతంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పెద్దారెడ్డి వచ్చి ఏది అక్రమంగా నిర